# తెలుగులో స్త్రీల కథా సాహిత్య ధోరణులు

## విద్యార్థినుల తెలుగు ప్రాజెక్టువర్క్

*Enter to Learn, Leave to Serve*


పర్యవేక్షకులు

**డా॥ఎమ్. శ్యామల**

తెలుగు శాఖాధ్యక్షులు మరియు అధ్యాపకురాలు

తెలుగు విభాగం

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి)

వడ్డేపల్లి, హన్మకొండ, తెలంగాణ

<u>సమర్పించువారు</u>

| | | |
|---|---|---|
| 1. ఎమ్. పూజిత | బిఎస్సి (ఎమ్‌పిసిఎస్) | ద్వితీయ సంవత్సరం |
| 2. జి. ప్రమీల | బిఎస్సి (ఎమ్‌పిసిఎస్) | ద్వితీయ సంవత్సరం |
| 3. ఇ. అశ్వితపటేల్ | బిఎస్సి (ఎమ్ఎస్‌టిసిఎస్) | ద్వితీయ సంవత్సరం |
| 4. పి. కీర్తి | బిఎస్సి (ఎమ్‌పిసిఎస్) | ద్వితీయ సంవత్సరం |
| 5. ఎస్. మనీష | బిఎస్సి (ఎమ్‌పిసిఎస్) | ద్వితీయ సంవత్సరం |
| 6. ఎస్.నిఖిత | బిఎస్సి (ఎమ్ఎస్‌టిడిఎస్) | ద్వితీయ సంవత్సరం |


**2022-23**

# విషయ సూచిక


I. పరిధి - పద్ధతి 3-3

II. ఉద్దేశ్యం 3-4

III. ప్రయోజనం 5-5

IV. అధ్యాయ విభజన

1. మొదటితరం కథా రచయిత్రులు 1900-1930 6-7
2. రెండవతరం కథా రచయిత్రులు 1931-1960 8-11
3. మూడవతరం కథా రచయిత్రులు 1961-1990 12-15
4. నాలుగవతరం కథా రచయిత్రులు 1991-2020 16-18

V. ముగింపు 19-20

VI. ఉపయుక్త గ్రంథసూచి 21-21

# అంశం: తెలుగులో స్త్రీల కథా సాహిత్య ధోరణులు

## పరిధి-పద్ధతి:

మా ప్రాజెక్టు కోసం మేము గ్రంథాలయాలకు వెళ్లి పుస్తకాలను చదివాము. అందులో సం॥1900ల నుండి సం॥2020 వరకు అనగా 120 సంవత్సరాల కాలంలో కథా సాహిత్య రంగంలో స్త్రీలు రాసిన కథల గురించి విమర్శ గ్రంథాలను సేకరించి చదివాము. మార్గదర్శకుల సహాయంతో విశ్లేషణాత్మక పద్ధతిలో ఈ ప్రాజెక్టు చేసాము. రచయిత్రుల కథలను కాలక్రమానుసారంగా అధ్యయనం చేయడం ఈ పరిశోధనకు అనుసరించిన మరొక పద్ధతి.

## ఉద్దేశ్యం:

తొలి తెలుగు కథారచయితగా పేరుపొందిన కవి గురజాడ. కానీ ఆయనకు ముందునుంచే స్త్రీలు కథలు రాసి పత్రికలలో ప్రచురించడం ప్రారంభించారు. ఇప్పటివరకు మనకు లభిస్తున్న సమాచారాన్ని బట్టి తొలి మహిళా కథా రచయిత బండారు అచ్చమాంబ. ఆమె తొలి కథ ప్రేమ పరీక్షణము, సం॥ 1898 జూలై

తెలుగు జనానా పత్రికలో అచ్చయింది. సం॥1910లో దిద్దుబాటు కథ వచ్చేనాటికి బండారు అచ్చమాంబతో కలిపి 14 మంది స్త్రీలు  కథలు రాసారు. ఇప్పటి వరకు కథలు రాసిన స్త్రీల సంఖ్య వందల్లో ఉంటే వారు రాసిన కథలు వేలల్లో  ఉన్నాయి. ఈ కాలంలో అనగా సం॥1900 నుండి సం॥2020 వరకు అంటే ఈ 120సం॥ల కాలంలో స్త్రీలు రాసిన కథా సాహిత్య ధోరణుల గురించి స్థూలమైన అవగాహన కోసం, సమాజంలో స్త్రీల స్థితిగతులు ఎలా చిత్రీకరించబడ్డాయో గుర్తించి విశ్లేషించడం మా పరిశోధన ముఖ్యోద్దేశం.

**ముగింపు:**

తొలుత స్త్రీలు సంఘ సంస్కరణ నేపథ్యంతో కథలు వ్రాసారు. స్వాతంత్ర్యానంతరం రచయిత్రుల ఆలోచనా విధానంలో మార్పు వచ్చింది. సాంప్రదాయ వారసత్వానికి క్షణక్షణం పరివర్తన పొందుతున్న నూతన సమాజానికి సంఘర్షన జరుగుతున్న కాలంలో రెండింటిని సమన్వయపరుస్తూ కథను వ్రాసారు. స్త్రీ తనని గూర్చి తాను తెలుసుకుంటూ చైతన్యం పొంది కుటుంబంలో, వైవాహిక జీవితంలో, స్త్రీ పురుష సంభంధాలను వివిధ కోణాల నుండి చర్చకు పెడుతూ రచయిత్రులు కథలు వ్రాసారు.

సం॥1980 నుండి స్త్రీవాద కథలు వచ్చాయి. అవి క్రమంగా దళిత స్త్రీ వాదం, మైనారిటీ స్త్రీ వాదం, గిరిజన స్త్రీ వాదం, విప్లవ స్త్రీవాదాలుగా పరిణమించిన విధానాన్ని , ప్రాంతీయ అస్థిత్వాన్ని గురించి రచయిత్రులు కథలు రాసారు. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, సరళీకరణల ప్రభావం స్త్రీలపై ఎలా పడుతుందో ప్రచార, ప్రసార మాధ్యమాలు, సామాజిక మాధ్యమాల ప్రభావం యువతపై ముఖ్యంగా యువతులపై చూపిస్తున్న ప్రభావాలను, వస్తు వ్యామోహాలను, మానవ సంబంధాలు నశిస్తున్న విధానాలను, ప్రేమ పేరుతో వేదింపులను జరిగే సంఘటనలను ప్రతిఫలించేలా కథలు వ్రాసారు.

# ప్రాజెక్టు పేరు :

"మహాభారతంలోని వన పర్వం"

మార్గదర్శకురాలి పేరు :

కపిల. భారతి

ప్రాజెక్టు పని చేసిన వారి పేర్లు :

యం. నవ్య → BZC
యం. అంజలి → MBCAN
బి. భవిత → BZAN
వి. నాగేశ్వరి. → MBCAN

# వన పర్వము

అంశం : వన పర్వము

ప్రత్యేకత : 13 సంవత్సరాల వనవాసానికి చెందిన భాగములు.
12 సంవత్సరాల వనవాసం. 1 సంవత్సరం అజ్ఞాతవాసం.

వివరణ : సభాపర్వంలో ఓడిపోయిన పాండవులు తమ ప్రతిజ్ఞ ప్రకారం పన్నెండు సంవత్సరాలు అరణ్యవాసం చేయడం ఈ పర్వంలోని ముఖ్యాంశం.

కథా సంగ్రహం :

ప్రథమాశ్వాసము :

ఆ ప్రకారం పాండవులు ఆయుధాలతో ద్రౌపది వెంటరాగా అరణ్యానికి బయలుదేరి ఉత్తరంగా ప్రయాణం సాగించారు. వారి వెంట వారి సేవకులు వధ్యులుగా ఏడు రథాలతో తరలి వెళ్లారు. వారి వెంట సుభద్ర, అభిమన్యుడు, ఉపపాండవులు, వెళ్లారు. ఆ దృశ్యాన్ని చూసి పురజనులు ఎంతో దుఃఖించి పాండవులను వెంబడించి బాధతో ఆగిరి సర్వస్వం వదిలి అడవులకు వెళ్తాం ధర్మజా" అనుకుని ఏడుస్తూ చెప్పారు" భీష్ముడు, ద్రోణుడు, కృపాచార్యుడు, విదురుడు వంటి పెద్దలను ఎందుకు ఆపలేదు? ఇక్కడ ధర్మం నశించింది. కనుక మేము మీతో అరణ్యాలకు వస్తాము" అని పౌరులు పాండవుల వెంట బయలు దేరారు. ధర్మరాజు" అయ్యలారా మీరు మా పట్ల చూపిస్తున్న అభిమానానికి కృతజ్ఞులము. మీరు ఈ వనక్లేశం భరించలేరు. మీరు మా వెంట రావద్దు మరలి పొండి" అన్నాడు. ధర్మరాజు మన్నించి పౌరులు వెనుకకు మరలి వెళ్లారు. తరువాత వారు గంగా తీరం చేరారు. ధర్మరాజు' బ్రాహ్మణోత్తములారా ! మీరు పూజ్యులు. మేము అడవులలో కందమూలములు తింటూ బ్రతకాలి. మీరు మా వెంట కష్ట పడటు

## ముగింపు :-

అయోధ్యాధిపతియైన దశరథ మహారాజు శ్రీరాముడికి పట్టాభిషేకం చేస్తానని సభలో సభికులతో చెబుతారు. సభలో అందరూ హర్షిస్తారు. శ్రీరాము పట్టాభిషేకానికి ప్రజలు కూడా సుముఖంగా ఉన్నారని తెలుసుకున్న దశరథుడు, శ్రీరాముడిని పిలిపించుకున్నాడు. పట్టాభిషేక విషయం శ్రీరాముడితో దశరథుడు స్వయంగా చెబుతాడు. శ్రీరాముడు సరేనంటాడు. పట్టాభిషేక మహోత్సవమునకు అయోధ్య ముస్తాబు అవుతుంది. అదే సమయంలో కైకేయి మనసులో మంథర మాటలు నాటుకుంటాయి.

మంథర మాటలకు ప్రభావితురాలు అయిన కైకేయి గతంలో దశరథుడు తనకు ఇచ్చిన ఇచ్చిన వరాలు కోరడానికి నిశ్చయించుకుంటుంది. తత్ఫలితంగా కైకేయి దశరథుని తనకు ఇచ్చిన వరాలు చెప్పమని చెబుతా. శ్రీరాము వనవాసం కోరుకుంటుంది. భరతుడి పట్టాభిషేకం కోరుకుంటుంది. హతాశుడైన దశరథుడు శ్రీరాముడిని అడవులకు పంపడానికి ఇష్టపడడు. మరునాడు శ్రీరాముడు పట్టాభి(రాముడు)(డవ్వా)నికి సిద్ధపడి దశరథుడి వద్దకు వస్తాడు. అయితే కైకేయి చెప్పిన మాటలు విన్న శ్రీరాముడు అడవులకు వెళ్ళడానికి సిద్ధపడతాడు. ఆ తరువాత వనవాసంలో జరిగిన విషయాలను మనము ప్రాజెక్టు ద్వారా తెలియజేశాము.

# తెలుగు ప్రాజెక్టు పని

పర్యవేక్షణ అధ్యాపకురాలు :-

శ్రీమతి సొల్లేటి రజితగారు.

# గ్రూప్ మెంబర్స్ నేమ్స్:

కె. అక్షయ - 2005237031022

టి. వైష్ణవి - 2005237031041

ఎస్. సౌమ్య - 2005237031029

కె. హేమరచన - 2005237111015

# సూచిక :-


→ జానపద సాహిత్యం ←

→ వర్గీకరణ ←

→ జానపద సాహిత్యంలో స్త్రీవాదం ←

→ జానపద సాహిత్యం సేకరించినవారు ←

→ జానపద వాఙ్మయంలో ఉన్న ← ముఖ్యమైన భాగాలు

→ తెలంగాణ జానపద ఆశ్రిత కళారూపాలు - ← సాహిత్యం

→ తెలుగు జానపద సాహిత్యాని మూలాలు ←

→ జానపద విజ్ఞానం - సాహిత్యం ←

→ జానపద సాహిత్య కళా ప్రదర్శన వేదిక ←

# జానపద సాహిత్యం

జానపద సాహిత్యం అనేది నిర్దిష్ట వ్యక్తుల సమూహం ద్వారా భాగస్వామ్యం చేయబడింది, ఇది వారి వారి సంస్కృతి, సంప్రదాయాలను కలిగి ఉంటుంది. ఇందులో కథలు, పురాణాలు, ఇతిహాసాలు, సామెతలు, పద్యాలు, హాస్యం .. వగైరా ఉంటాయి. ఆ సమూహానికి సాధారణమైన సాంప్రదాయ విశ్వాస శైలి నుండి లోతైన సంస్కృతిని కలిగి ఉంటాయి. జానపద కథలు, జానపద నృత్యాలు, పాటలు వంటి వేదిక రూపాలు కూడా ఉంటాయి, వాటిలో ప్రతి ఒక్కటి, ఒక్కొక్కటిగా లేదా కలయికలో, జానపద కళాఖండంగా లేదా సాంప్రదాయ సాంస్కృతిక వ్యక్తీకరణగా పరిగణించబడుతుంది.

జానపద సాహిత్యం ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి లేదా ఒక తరం నుండి మరొక ప్రాంతానికి విస్తరింపబడుతుంది. జానపద సాహిత్యం అనేది పాఠశాలల్లో, లలిత కళల అధ్యాపకులతో నేర్చుకునేది కాదు. ఈ సంప్రదాయాలు ఒక వ్యక్తి నుండి మరొకరికి మౌఖిక సూచనలు లేదా ప్రదర్శనల ద్వారా చేరుతాయి. జానపద సాహిత్యం అధ్యయనం చేసే అధ్యాపకులను జానపద అధ్యాపకులు లేదా జానపద సాహిత్యం అని అంటారు.

జానపద సాహిత్యం అంటే తరతరాల గ్రంథస్థం కాని మౌఖిక సంప్రదాయాలను వివరించే సాహిత్యం అని చెప్పుకోవచ్చు. ఏ భాషలోనైనా మొదటి సాహిత్యం పుట్టింది మౌఖిక రూపంలోనే. మానవుడు ప్రకృతిని చూసి పులకించి లేక మరి ఏ ఇతర కారణాలవల్లో తనకు కలిగిన భావాలను వ్యక్తం చేయడానికి ఒక కథ అల్లడమో ఒక పాట కట్టడమో జరుగుతుంది.

ముగింపు - జానపద విజ్ఞానం - సాహిత్యం

సాధారణంగా జానపదుల ప్రారంభదశ నుండి పని, పాట, మాట, ఆట అనే నాలుగు అంశాలతో ముడిపడి ఉంటుంది. మనిషి శ్రమ మరచిపోవడానికి పాట పాడినా, వినోదం కోసం, మానసిక ఉల్లాసం కోసం ఆట ఆడినా, మాట్లాడినా... ఇలా అవసరాలకు సంబంధించిన విజ్ఞానాన్ని సాహిత్యంలోని వివిధ రూపాల ద్వారా జానపదులు వ్యక్తం చేశారు.

→ ఇప్పుడు మనం చూస్తున్న జానపద విజ్ఞానం హఠాత్తుగా ఆకాశం నుండి ఊడిపడినదేమీ కాదు. అది ఒక తరం నుంచి మరో తరానికి ఒక క్రమ పద్ధతిలో వివిధ రూపాల్లో మారుతూ వస్తుంది. మౌఖిక రూపంలో ప్రచారం పొందిన జానపద విజ్ఞానం ఇటీవల కాలంలో లిఖితరూపం సంతరించుకుంటోంది. క్షేత్ర సందర్శనలు, పరిశోధనలు కోసం జానపద విజ్ఞానాన్ని సేకరించి ముద్రిత రూపంలోను, వీడియో రూపాలను, ఫోటోలు, సిడీల రూపంలోను భద్రపరుస్తారు.

ఈ మూడు సూత్రాల ఆధారంగా ఇలా ప్రాంతాల ప్రజలు మార్గాలను వేసుకుంటున్నారు. లిఖిత సంప్రదాయం కన్నా మౌఖిక సంప్రదాయమే శక్తివంతమైనది.

వీటిలో కొన్ని సాహిత్యంలో ఎన్నో ప్రతిఫలించాయని చెప్పేదే ఈ సాహిత్యం,